

# వరలక్ష్మీ వ్రత కల్పము

## పూజ సామగ్రి

శ్రీ వరలక్ష్మీ దేవతాయైనమః

పసుపు, కుంకుమ, పండ్లు, పూవులు, తమలపాకులు,

అగరవత్తులు,వక్కలు,కర్పూరం, గంధం, అక్షింతలు,

కొబ్బరికాయలు,కలశము, కలశవస్త్రము

అమ్మవారి ప్రతిమ లేక విగ్రహము

పంచామృతము– అనగా ఆవుపాలు,

ఆవుపెరుగు,ఆవునెయ్యి,తేనె,పంచదార అన్ని కలిపినది

దీపములు–తైలం, నెయ్యి

వస్త్రములు–ప్రత్తితో చేయవచ్చు లేదా కొత్తచీర, రవిక (జాకెట్టు గుడ్డ)

ఉన్నచో అమ్మవారికి పూజసమయంలో సమర్పించి తర్వాత

కట్టుకోవచ్చు

మాంగల్యం– పసుపు తాడు చేసి, దానికి అమ్మవారిరూపు లేదా ఒక

పసుపుకొమ్ము కట్టవచ్చు

ఆభరణములు–కొత్తవి చేయిస్తే అవి అమ్మవారికి పెట్టిన తర్వాత

వేసుకోవచ్చు

మహానైవేద్యం–నేతితో చేసిన 12 రకాల వంటకాలు

వీలుకాకపోతే వారి వారి శక్తి కొలది రకరకాల పిండివంటలు

చేయవచ్చు

తోరము– తొమ్మిది ముడులు వేసిన తోరము. పసుపు

దారములోఒక్కొక్క పూవు పెట్టి ఒక్కొక్క ముడి వేయవలెను

(మూడు తోరాలు కావాలి–ఒకటి మీకు, ఒకటి అమ్మవారికి,

ఒకటిముత్తయిదువుకు)

పసుపుముద్దతో వినాయకుడిని చేయవలెను ఒకపీటమీద కొద్దిగా బియ్యము పరచి, పూర్ణకుంభములో (వెండి చెంబులో) కొత్త బియ్యము వేసి, మఱ్ఱిరియిగుళ్ళుగాని, మామిడాకులుకాని అవి దొరకకపోతే తమలపాకులు గాని వేసి, ఆ కుంభం మీద కొత్తరవికెలగుడ్డ చుట్టిన కొబ్బరికాయ ఉంచి దానిని పీటమీద మధ్యగా ఉంచి, పూజకు సిద్ధం చేయాలి. తర్వాత మంచినీటితో గ్లాసు, ఉద్దరిణ (చెంచా) ఉంచుకోవాలి.

# పూజ విధానం:-

ఓం కేశవాయ స్వాహా ఓం నారాయణాయ స్వాహా ఓం మాధవాయ స్వాహా అని మూడు మార్లు ఆచమనము చేసి

ఓం గోవిందాయనమ:, విష్ణవే నమ:, మధుసూదనాయనమ:, త్రివిక్రమాయనమ:, వామనాయనమ:, శ్రీధరాయనమ:, హృషీకేశాయనమ:, పద్మనాభాయనమ:, దామోదరాయనమ:, సంకర్షణాయనమ:, వాసుదేవాయనమ:, ప్రద్యుమ్నాయనమ:, అనిరుద్ధాయనమ:, పురుషోత్తమాయనమ:, అధోక్షజాయనమ:, నారసింహాయనమ:, అచ్యుతాయనమ:, జనార్ధనాయనమ:, ఉపేంద్రాయనమ: , హరయేనమ: శ్రీకృష్ణాయ నమ:.

ఉత్తిష్ఠంతు భూతపిశాచా: ఏతే భూమికారకా:,

ఏతేషా మవిరోధేన దేవకర్మ సమారభే.

(అక్షింతలు వెనుక వేసుకోవలెను)

దేవుళ్ళందరికి నమస్కారం చేయండి

శుక్లాంబరధరం విష్ణుం – శశివర్ణం చతుర్భుజమ్,

ప్రసన్నవదనం ధ్యాయే – త్సర్వవిఘ్నోపశాంతయే.

ఓం శ్రీలక్ష్మీనారాయణాభ్యాం నమ: , శ్రీఉమామహేశ్వరాభ్యాం నమ: , శ్రీవాణీహిరణ్యగర్భాభ్యాం నమ: , శ్రీశచీపురందరాభ్యాం నమ: , శ్రీఅరుంధతీవసిష్ఠాభ్యాం నమ: , శ్రీ సీతారామాభ్యాం నమ: , సర్వేభ్యో దేవేభ్యో నమ:, మాతృభ్యో నమ: , పితృభ్యో నమ:

మమ ఉపాత్తసమస్తదురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం అద్యబ్రహ్మణ: ద్వితీయపరార్థే శ్వేతవరాహకల్పే వైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన శుభ సంవత్సరే దక్షిణాయనే వర్షఋుతౌ శ్రావణమాసే శుక్లపక్షే శుభతిథౌ శుక్రవాసరే, శుభనక్షత్రే శుభయోగే శుభకరణే ఏవం గుణవిశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమత్యాః (మీపేరు చెప్పుకోండి) అస్మాకం సహ కుటుంబానాం క్షేమ స్థైర్య విజయాయురా రోగ్యైశ్వర్యాభి

వృద్ధ్యర్థం – ధర్మార్థకామ మోక్ష చతుర్విధ పురుషార్థఫల సిద్ధ్యర్థం – ఇష్ట కామ్యార్థ సిద్ధ్యర్థం సత్సంతాన సౌభాగ్య శుభఫలావ్యాప్త్యర్థం వర్షే వర్షే ప్రయుక్త శ్రీ వరలక్ష్మీ దేవతా ముద్దిశ్య వరలక్ష్మీ ప్రీత్యర్థం భవిష్యోత్తర పురాణకల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే – తదంగ త్వేన కలశపూజాం కరిష్యే కలశే గంధపుష్పాక్షతై రభ్యర్చ్య కలశస్యోపరి హస్తం నిధాయ.

కుంకుమ గంధం బొట్లు కలశానికి పెట్టి, కలశం మీద చేయి ఉంచండి. మీ పేరు గోత్రం చెప్పుకోండి

కలశస్యముఖేవిష్ణు: కంఠే రుద్రస్సమాశ్రిత:
మూలే తత్రస్థితో బ్రహ్మ మధ్యే మాతృగణాస్మృతా:
కుక్షౌతు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా.
ఋగ్వేదోథ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణ:
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితా:
ఆయాంతు లక్ష్మీ పూజార్థం దురిత క్షయ కారకా:

గ్లాసులో నీళ్ళు అమ్మవారిమీద పూజద్రవ్యాల మీద చల్లండి

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి,

నర్మదే, సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు

ఏవం కలశపూజాం కుర్యాత్ –

ఆదౌ గణాధిపతి పూజాం కుర్యాత్

పసుపు తో చేసిన వినాయకుని తమలపాకు మీద పెట్టి పూజచేయండి

(వినాయకుని మీద మీకు తెలిసిన శ్లోకాలు చదివి తాంబూలం, పండ్లు నైవేద్యం పెట్టండి)

అనంతరం, వరలక్ష్మీ పూజా మారంభేత్ – వరలక్ష్మీ ధ్యానమ్ ॥

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే.

నారాయణప్రియే దేవి సుప్రీతాభవ సర్వదా.

క్షీరోదార్ణవ సంభూతే కమలే కమలాలయే

సుస్థిరా భవ మే గేహే సురాసుర నమస్కృతే॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః॥ ధ్యాయామి॥

అక్షింతలు వేయండి

సర్వమంగళ మాంగళ్యే విష్ణువక్షస్థలాలయే ఆవాహయామి

దేవి! త్వాం సుప్రీతా భవ సర్వదా॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః॥ ధ్యాయామి॥ఆవాహయామి,

అక్షింతలు వేసి ఆచమనీయం చేయండి

సూర్యాయుత నిభస్ఫూర్తే స్ఫురద్రత్న విభూషితం,

సింహాసన మిదం దేవి స్థీయతాం సురపూజితే,

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః॥ ధ్యాయామి॥

రత్నసింహాసనం సమర్పయామి.

అక్షింతలువేయండి

శుద్ధోదకం చ పాత్రస్థం గంధ పుష్పాది మిశ్రితం

అర్ఘ్యం దాస్యామి తే దేవి గృహాణ సురపూజితే

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః॥ అర్ఘ్యం సమర్పయామి.

నీళ్ళు వదలండి

సువాసిత జలం రమ్యం సర్వతీర్థ సముద్భవం

పాద్యం గృహాణ దేవి త్వం సర్వదేవ నమస్కృతే

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః॥ పాద్యం సమర్పయామి.

నీళ్ళుఅమ్మవారిమీద చల్లండి

సువర్ణ కలశానీతం చందనాగరు సంయుతం,
గృహాణాచమనం దేవి మయాదత్తం శుభప్రదే.
శ్రీ వరలక్ష్మీ దేవతాయ్యై నమః॥  ఆచమనీయం సమర్పయామి.
నీళ్ళుచల్లండి

పయోదధి ఘృతోపేతం శర్కరా మధుసంయుతం,
పంచామృత స్నానమిదం గృహాణ కమలాలయే
శ్రీ వరలక్ష్మీ దేవతాయ్యై నమః॥ పంచామృత స్నానం సమర్పయామి.
పంచామృతం చల్లండి

గంగాజలం మయానీతం మహాదేవ శిరస్థితం,
శుద్ధోదక స్నాన మిదం గృహాణ విధు సోదరి,
శ్రీ వరలక్ష్మీ దేవతాయ్యై నమః॥ శుద్ధోదక స్నానం సమర్పయామి
నీళ్ళు చల్లండి

సురార్చితాంఘ్రి యుగళే దుకూల వసనప్రియే
వస్త్రయుగ్మం ప్రదాస్యామి గృహాణ హరివల్లభే.
శ్రీ వరలక్ష్మీ దేవతాయ్యై నమః॥ వస్త్రయుగ్మం సమర్పయామి.
కొత్తబట్టలు వుంటే లేదా పత్తి సమర్పించండి.

కేయూర కంకణే దివ్యేహారనూపుర మేఖలా,
విభూషణాన్యమూల్యాని గృహాణ ఋషి పూజితే
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః॥ ఆభరణాని సమర్పయామి.
కొత్త ఆభరణాలువుంటే అమ్మవారికి పెట్టండి

తప్త హేమకృతం దేవి మాంగల్యం మంగళప్రదం
మయా సమర్పితం దేవి–గృహాణ త్వం శుభప్రదే॥
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః॥ మాంగల్యం సమర్పయామి.
అమ్మవారికి మాంగల్యం సమర్పించండి

కర్పూరాగరు కస్తూరీ రోచనాదిభి రన్వితం
గంధం దాస్యామ్యహం దేవి ప్రీత్యర్థం ప్రతి గృహ్యతాం,
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః॥ గంధం సమర్పయామి,
గంధం, కుంకుమ పెట్టండి

అక్షతాన్ ధవళాన్ దేవి శాలీయాన్ తండులాన్ శుభాన్
హరిద్రా కుంకుమో పేతాన్ గృహ్యతామబ్ధిపుత్రికే.
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః॥ అక్షతాన్ సమర్పయామి.
అక్షింతలు, పసుపు కుంకుమ చల్లండి

మల్లికా జాజికుసుమైశ్చంప కైరపిర్వకులైస్తథా,
శతపత్రైశ్చ కల్హారై: పూజయామి హరిప్రియే.
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః॥ పుష్పాణి పూజయామి.
అమ్మవారిని పూవులతోఅలంకరించండి

# అథాంగ పూజ

చంచలాయై నమః పాదౌ పూజయామి.

చపలాయై నమః జానునీ పూజయామి,

పీతాంబర ధరాయై నమః ఊరూ పూజయామి.

కమల వాసిన్యై నమః కటిం పూజయామి.

పద్మాలయాయై నమః నాభిం పూజయామి.

మదన మాత్రే నమః స్తనౌ పూజయామి,

లలితాయై నమః భుజద్వయం పూజయామి

కంబుకంఠ్యై నమః కంఠం పూజయామి,

సుముఖాయై నమః ముఖం పూజయామి.

శ్రియై నమః  ఓష్ఠౌ పూజయామి.

సునేత్రాయై నమః నేత్రౌ పూజయామి.

రమాయై నమః కర్ణౌపూజయామి.

కమలాయై నమః శిరః పూజయామి.

వరలక్ష్మ్యై నమః సర్వాణ్యంగాని పూజయామి.

# అష్టోత్తర శతనామ పూజ

ఒక్కొక్కనామానికి పూలు/పసుపు/కుంకుమ వేస్తూ ఉండండి.

ఓం ప్రకృత్యై నమః

ఓం వికృత్యై నమః

ఓం విద్యాయై నమః

ఓం సర్వభూతహిత ప్రదాయై నమః

ఓం శ్రద్ధాయై నమః

ఓం విభూత్యై నమః

ఓం సురభ్యై నమః

ఓం పరమాత్మికాయై నమః

ఓం వాచే నమః

ఓం పద్మాలయాయై నమః

ఓం పద్మాయై నమః

ఓం శుభయే నమః

ఓం స్వాహాయై నమః

ఓం స్వధాయై నమః

ఓం సుధాయై నమః

ఓం ధన్యాయై నమః

ఓం హిరణ్మయై నమః

ఓం లక్ష్మ్యై నమః

ఓం నిత్యపుష్టాయై నమః

ఓం విభావర్యై నమః

ఓం ఆదిత్యై నమః

ఓం దిత్యై నమః

ఓం దీప్తాయై నమః

ఓం వసుధాయై నమః

ఓం వసుధారిణ్యై నమః

ఓం కమలాయై నమః

ఓం కాంతాయై నమః

ఓం కామ్యాయై నమః

ఓం క్రోధసంభవాయై నమః

ఓం అనుగ్రహప్రదాయై నమః

ఓం బుద్ధయే నమః

ఓం అనఘాయై నమః

ఓం హరివల్లభాయై నమః

ఓం అశోకాయై నమః

ఓం అమృతాయై నమః

ఓం దీప్తాయై నమః

ఓం లోకశోకవినాశిన్యై నమః

ఓం ధర్మనిలయాయై నమః

ఓం కరుణాయై నమః

ఓం లోకమాత్రే నమః

ఓం పద్మప్రియాయై నమ:

ఓం పద్మహస్తాయై నమ:

ఓం పద్మాక్ష్యై నమ:

ఓం పద్మసుందర్యై నమ:

ఓం పద్మోద్భవాయై నమ:

ఓం పద్మముఖ్యై నమ:

ఓం పద్మనాభప్రియాయై నమ:

ఓం రమాయై నమ:

ఓం పద్మమాలాధరాయై దేవ్యై నమః

ఓం పద్మిన్యై నమ:

ఓం పద్మగంధిన్యై నమ:

ఓం పుణ్యగంధాయై నమ:

ఓం సుప్రసన్నాయై నమ:

ఓం ప్రసాదాభిముఖ్యై నమ:

ఓం ప్రభాయై నమ:

ఓం చంద్రవదనాయై నమ:

ఓం చంద్రాయై నమ:

ఓం చన్ద్రసహోదర్యై నమ:

ఓం చతుర్భుజాయై నమ:

ఓం చంద్రరూపాయై నమ:

ఓం ఇందిరాయై నమః

ఓం ఇందుశీతలాయై నమః

ఓం ఆహ్లాదజనన్యై నమః

ఓం పుష్ట్యై నమః

ఓం శివాయై నమః

ఓం శివకర్యై నమః

ఓం సత్యై నమః

ఓం విమలాయై నమః

ఓం విశ్వజనన్యై నమః

ఓం తుష్ట్యై నమః

ఓం దారిద్ర్యనాశిన్యై నమః

ఓం ప్రీత్యై నమః

ఓం పుష్కరిణ్యై నమః

ఓం శాంతాయై నమః

ఓం శుక్లమాల్యాంబరాయై

ఓం శ్రియై నమః

ఓం భాస్కర్యై నమః

ఓం బిల్వనిలయాయై నమః

ఓం వరారోహాయై నమః

ఓం యశస్విన్యై నమః

ఓం వసుంధరాయై నమ:

ఓం ఉదారాంగాయై నమ:

ఓం హరిణ్యై నమ:

ఓం హేమమాలిన్యై నమ:

ఓం ధనధాన్యకర్యై నమ:

ఓం సిద్ధ్యై నమ:

ఓం స్త్రైణసౌమ్యాయై నమ:

ఓం శుభప్రధాయై నమ:

ఓం నృపవేశ్మగతాయై నమ:

ఓం నందాయై నమః

ఓం వరలక్ష్మ్యై నమ:

ఓం వసుప్రదాయై నమ:

ఓం శుభాయై నమ:

హిరణ్య ప్రాకారాయై నమః

సముద్రతనయాయై నమః

ఓం జయాయై నమః

ఓం మంగళాయైదేవ్యై నమః

ఓం విష్ణువక్ష:స్థలస్థితాయై నమః

ఓం విష్ణుపత్న్యై నమః

ఓం ప్రసన్నాక్ష్యై నమః

ఓం నారాయణసమాశ్రితాయై నమః

ఓం దారిద్ర్య – ధ్వంసిన్యైదేవ్యై నమః

ఓం సర్వోపద్రవ నివారిణ్యై నమః

ఓం నవదుర్గాయై నమః

ఓం మహాకాళ్యై నమః

ఓం బ్రహ్మవిష్ణుశివాత్మికాయై నమః

ఓం త్రికాలజ్ఞానసంపన్నాయై నమః

ఓం భువనేశ్వర్యై నమః

శ్రీ వరలక్ష్మీ దేవతాయై అష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి.

# ఉపచారాలు

దశాంగం గుగ్గులోపేతం సుగంధం చ మనోహరం

ధూపం దాస్యామి తే దేవి వరలక్ష్మి గృహాణ త్వం.

శ్రీవరలక్ష్మీ దేవతాయై నమః॥ధూపం సమర్పయామి.

అగరవత్తులువెలిగించండి

ఘృతాక్తవర్తి సంయుక్త మంధకార వినాశకం

దీపం దాస్యామి తే దేవి గృహాణముదితా భవ,

శ్రీవరలక్ష్మీ దేవతాయై నమః॥దీపం దర్శయామి.

దీపంవెలిగించండి

నైవేద్యం షడ్రసోపేతం దధిమధ్వాజ్య సంయుతం,
నానాభక్ష్య ఫలోపేతం గృహాణ హరివల్లభే.
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమః॥ నైవేద్యం సమర్పయామి.
వంటకాలమీద పిండివంటల మీద నీళ్ళు చల్లి నైవేద్యం పెట్టండి

ఘనసార సుగంధేన మిశ్రితం పుష్పవాసితం
పానీయం గృహ్యతాం దేవి శీతలం సుమనోహరం
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమః॥పానీయం సమర్పయామి.
నీళ్ళుచల్లండి

పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం
కర్పూరచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం.
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమః॥తాంబూలం సమర్పయామి.
తాంబూలం వక్కలతో పెట్టండి

నీరాజనం సమానీతం కర్పూరేణ సమన్వితం.
తుభ్యం దాస్యామ్యహం దేవి గృహ్యతాం విష్ణువల్లభే,
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమః॥నీరాజనం సమర్పయామి.
కర్పూరం వెలిగించండి

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే
నారాయణ ప్రియే దేవి సుప్రీతాభవ సర్వదా.
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమః॥మంత్రపుష్పం సమర్పయామి.
చేతిలో పూలు అక్షింతలు పట్టుకుని ప్రదక్షణ చేయండి

యానికాని చ పాపాని జన్మాంతర కృతాని చ,

తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే

పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవా

త్రాహి మాం కృపయాదేవి శరణాగతవత్సలే

అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ

తస్మాత్కారుణ్యభావేన రక్ష రక్ష జనార్దని.

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ:॥ప్రదక్షిణం సమర్పయామి.

నమస్తే లోక జనని నమస్తే విష్ణువల్లభే,

పాహిమాం భక్త వరదే వరలక్ష్మ్యై నమో నమ:.

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: నమస్కారాన్ సమర్పయామి.

# తోరగ్రంధి పూజ

తోరాన్ని అమ్మవారి ముందుంచి ఒక్కొక్కముడికి ఇలాపూజ చేయండి

కమలాయై నమ: ప్రథమ గ్రంధిం పూజయామి,

రమాయై నమ: ద్వితీయ గ్రంధిం పూజయామి,

లోకమాత్రే నమ: తృతీయ గ్రంధిం పూజయామి,

విశ్వజనన్యై నమ: చతుర్ధ గ్రంధిం పూజయామి,

మహాలక్ష్మ్యై నమ: పంచమగ్రంధిం పూజయామి.

క్షీరాబ్ధితనయాయై నమ: షష్ఠగ్రంధిం పూజయామి.

విశ్వసాక్షిణ్యై నమ: సప్తమ గ్రంధిం పూజయామి.

చంద్రసహోదర్యై నమ: అష్టమ గ్రంధిం పూజయామి.

హరివల్లభాయైనమః నవమగ్రంధిం పూజయామి.

తోరము కడుతూ కింది శ్లోకం చదవండి

## తోరబంధన మంత్రం

బధ్నామి దక్షిణహస్తే నవసూత్రం శుభప్రదం

పుత్ర పౌత్రాభి వృద్ధిం చ సౌభాగ్యం దేహిమే రమే

## వాయన విధి:

ఏవం సంపూజ్య కళ్యాణీం వరలక్ష్మీం స్వశక్తిత:

దాతవ్యం ద్వాదశాపూపం వాయనం హి ద్విజాతయే.

ముత్తయిదువకు పండ్లు పూలూ తాంబూలం తమశక్తికొలది వాయనం ఇవ్వచ్చు.వాయనమిచ్చేటప్పుడు ఈ కింది విధంగా చదవండి

### వాయనదాన మంత్ర: -

ఇందిరా ప్రతిగృహ్ణాతు ఇందిరాయై దదాతి చ

ఇందిరాతారకోభాభ్యాం ఇందిరాయై నమో నమ:.

ఇది పూజా విధానం సంపూర్ణం.

# వరలక్ష్మీ వ్రత కథ

అక్షింతలు చేతిలో వేసికొని, కథ భక్తి శ్రద్ధలతో చదవండి/వినండి.

సూత మహాముని శౌనకుడు మొదలైన మహర్షులని చూసి యిలా అన్నాడు. 'ఓ మునీశ్వరులారా ! స్త్రీలకు సర్వ సౌభాగ్యములు కలుగు వ్రతమొకటి పూర్వము శివుడు పార్వతికి చెప్పాడు దానిని చెప్తాను వినండి.'

ఒకరోజు కైలాస పర్వతమున శివుడు తన సింహాసనము మీద కూర్చుని ఉండగా, పార్వతీదేవి ఆయనని సమీపించి, 'దేవా! లోకంలో స్త్రీలు ఏ వ్రతం చేస్తే సర్వ సౌభాగ్యములను, పుత్రపౌత్రాదులను కలిగి సుఖసంతోషాలతో ఉంటారో అటువంటి వ్రతమేదో సెలవీయండి' అని అడగగా, పరమేశ్వరుడిలా చెప్పాడు. 'ఓ దేవీ! స్త్రీలకు పుత్ర పౌత్రాది సంపత్తులనిచ్చే వ్రతం ఒకటి ఉంది. దాని పేరు వరలక్ష్మీ వ్రతం. ఆ వ్రతమును

శ్రావణమాసంలో శుక్లపక్ష పూర్ణిమకు ముందుగా వచ్చే శుక్రవారము రోజు చేయవలెను.'

పార్వతీదేవి ! 'నాథా! ఆ వరలక్ష్మీ వ్రతము ఎలా చేయాలి ఏదేవతను పూజించాలి ? ఏ విధంగా చేయాలి ? దీనినెవరైనా యింతకు ముందు చేసారా ? ఆ వివరములన్నీ చెప్పండి'అని అడగగా శివుడు పార్వతీదేవిని చూసి, 'ఓ కాత్యాయనీ! వరలక్ష్మీ వ్రత విశేషాలు చెప్తాను విను. పూర్వము మగధ దేశమున కుండినమనే ఒక పట్టణము ఉంది. ఆ పట్టణము నిండా బంగారు ప్రాకారములు, బంగారు గోడలు కల యిళ్ళు ఉన్నాయి. అందులో చారుమతి అనే ఒక బ్రాహ్మణ స్త్రీ ఉన్నది. ఆమె పతియే ప్రత్యక్ష దైవముగా భావించి, తెల్లవారు ఝామునే లేచి, స్నానం చేసి పతి దేవుని పూవులతో

కొలిచి, ఆ తర్వాత అత్తమామలకు అవసరమైన అనేక సేవలు చేసి, యింటి పనులన్నీ ఓర్పుతో, నేర్పుతో చేసుకుంటుండేది. అందరితో మితంగా కాని ప్రియంగా మాట్లాడు తుండేది. గయ్యాళిగా కాకుండా, ఇంత అణకువగా నున్న ఆ మహాపతివ్రతను చూసి మహాలక్ష్మికి ఆమె మీద అనుగ్రహము కలిగింది'.

ఒకరోజు ఆ మహాయిల్లాలికి కలలో ప్రత్యక్షమై మహాలక్ష్మి ఇలా చెప్పింది. 'ఓ చారుమతీ! నేను వరలక్ష్మీ దేవిని. నీ నడవడిక చూసి నాకు నీమీద అనుగ్రహం కలిగి నీకు ప్రత్యక్షమయ్యాను. శ్రావణ మాసంలో శుక్ల పక్ష పూర్ణిమకు ముందుగా వచ్చే శుక్రవారం రోజు నువ్వు నన్ను పూజించితే నీకు కోరిన వరములనిస్తాను' అలా ప్రత్యక్షమైన అమ్మవారిని చూసి ఎంతో మురిసిపోయిన చారుమతీదేవి కలలోనే వరలక్ష్మీ దేవికి ప్రదక్షిణ నమస్కారములు చేసి.

నమస్తే సర్వలోకానాం జనన్యై పుణ్య మూర్తయే

శరణ్యే త్రిజగ ద్వంద్యే విష్ణు వక్షస్థలాలయే

అని అనేక విధములు స్తోత్రం చేసింది.

'ఓ జగజ్జననీ! నీ కటాక్షంబు కలిగితే జనులు ధన్యులవుతారు. విద్వాంసులవుతారు. సకల సంపన్నులవుతారు. నేను పూర్వజన్మలలోచేసిన పూజాఫలం వల్ల నీ దర్శనము నాకు కలిగింది.' అనగా వరలక్ష్మి సంతోషము చెందింది.

ఆ వెంటనే మెలకువ వచ్చి నాలుగు వైపుల చూస్తే చారుమతికి వరలక్ష్మీ దేవి కనపడలేదు. అపుడామెకు అర్ధమయింది తాను కలగన్నానని. వెంటనే భర్తని, అత్తమామలని లేపి చెప్పగానే వాళ్ళు కూడా చాలా సంతోషించారు. 'ఈ స్వప్నము చాలా ఉత్తమమైనది. దేవి ఆనతి ప్రకారం నువ్వు తప్పకుండా ఆ వ్రతం చెయ్యి' అన్నారు. చారుమతి తన యిరుగు పొరుగున ఉన్న స్త్రీలకు కూడా చెప్పింది. వాళ్ళు, చారుమతి ఎంతో ఉత్కంఠతో శ్రావణ మాసం ఎప్పుడొస్తుందా అని ఎదురు చూడ సాగారు.

వారు ఎంతో ఎదురు చూసిన పౌర్ణమి ముందు శుక్రవారము రానే వచ్చింది. ఈ రోజే కదా వరలక్ష్మీ దేవి చెప్పిన రోజని ఎంతో ఉత్సాహంతో చారుమతి మొదలగు స్త్రీలందరు పూజ కుపక్రమించారు. ప్రాత:కాలమే లేచి తలారా స్నానం చేసి, పట్టు బట్టలను కట్టు కున్నారు. చారుమతి యింట్లో అందరూ చేరారు. అక్కడ ఒక ప్రదేశంలో గోమయముతో అలికారు. ఒక మంటపం ఏర్పరిచారు. దానిమీద ఒక ఆసనం వేసారు. ఆసనం పైన కొత్త బియ్యము పోసి, మర్రిచిగుళ్ళు, మామిడాకుల అలంకారాలతో కలశం ఏర్పరచారు. అందులోకి వరలక్ష్మీదేవిని ఆవాహనము చేసారు.

చారుమతి మొదలగు స్త్రీలంతా ఎంతో భక్తి శ్రద్ధలతో పూజ చేసారు.

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే

నారాయణ ప్రియే దేవీ సుప్రీతా భవసర్వదా

అను ఈ శ్లోకంతో ధ్యానా వాహనాది షోడశోపచార పూజ చేశారు. తొమ్మిది సూత్రములు గల తోరాన్ని కుడిచేతికి కట్టుకున్నారు. వరలక్ష్మీ దేవికి అనేక రకములైన పిండి వంటలు చేసి నైవేద్యం పెట్టారు.

దాని తర్వాత ప్రదక్షిణం చేస్తుండగా ఆ స్త్రీలందరికీ ఘల్లుఘల్లుమని శబ్దం వినపడింది. వెంటనే తమ కాళ్ళను చూసుకుంటే గజ్జెలు మొదలైన ఆభరణములు కనిపించాయి. చారుమతి మొదలైన స్త్రీలంతా వరలక్ష్మీదేవి కృపా కటాక్షములు కలిగాయని ఎంతో మురిసి పోయారు. రెండో ప్రదక్షిణం చేయగానే చేతులకు ధగ ధగ లాడే నవరత్నాలతో కూడిన కంకణములు మొదలైన ఆభరణాలు కనిపించాయి. ఇంక వాళ్ళ ఆనందం ప్రత్యేకించి చెప్పేదేముంది? మూడవ ప్రదక్షిణం పూర్తి కాగానే ఆ స్త్రీలంతా సర్వభూషణాలంకృతులయ్యారు. చారుమతి మొదలైన ఆ స్త్రీల యిళ్ళన్నీ స్వర్ణమయాలయ్యాయి. వాళ్ళకి రథగజ తురగ వాహనాలు ప్రసాదింప బడ్డాయి.

చారుమతి యింటినుంచి ఆ స్త్రీలను తీసుకుని పోవటానికి వారి వారి యిళ్ళనుంచి గుఱ్ఱాలు, ఏనుగులు, రథాలు, బండ్లు వచ్చాయి. ఆ స్త్రీలు, చారుమతి కలిసి వారి చేత శాస్త్రప్రకారం పూజ చేయించిన బ్రాహ్మణోత్తమునికి గంధం పుష్పం, అక్షింతలతో పూజించి, 12 కుడుములు వాయనమిచ్చి, దక్షిణ తాంబూలములిచ్చి నమస్కరించారు. బ్రాహ్మణుడు వారిని ఆశీర్వదించారు. వరలక్ష్మీదేవికి నైవేద్యంగాపెట్టిన పిండివంటలను బంధు మిత్రులతో తిని తమ కోసం వచ్చిన గుఱ్ఱాలు, ఏనుగులు మొదలైన

వాహనాలలో వారి యిండ్లకు బయలు దేరారు.

వారు దోవలో చారుమతి భాగ్యమును, తమ భాగ్యమును ముచ్చటించుకుంటూ వెళ్ళారు. లక్ష్మీదేవి తనంతట తానే స్వప్నములో వచ్చి ప్రత్యక్షమవట మంటే మాటలా? చారుమతి ఎంత అదృష్టవంతురాలు అనుకున్నారు. చారుమతికి ప్రత్యక్షమైన విధానం తన మటుకే దాచుకుని తను ఒక్కతే పూజించకుండా, తమ అందరికీ చెప్పి, తమకి కూడా యింతటి సౌభాగ్యం కలగచేసిన చారుమతి ఎంతటి పుణ్యురాలు, అలాంటి ఆమె పరిచయం కలిగి ఉండిన తామెంత భాగ్యవంతులు అని ఎంతో మురిసిపోయారు.

అప్పటినుండి చారుమతితో సహా వారందరూ క్రమంతప్పకుండా ప్రతి సంవత్సరం ఈ పూజ చేస్తూ పుత్రపౌత్రాభి వృద్ధి కలిగి, ధన కనక వస్తు వాహనములు కలిగి, సుఖ సంతోషాలతో ఉన్నారు. కావున 'ఓ పార్వతీ! ఈ ఉత్తమమైన వ్రతమును చేస్తే, అలా ఎదుటి వారికి చెప్పి చేయిస్తే సర్వ సౌభాగ్యములు కలిగి శుభముగా ఉంటారు. ఈ కథను విన్నవారికి, చదివిన వారికి కూడా వరలక్ష్మీ ప్రసాదము వలన సకల కార్యములు సిద్ధించును.' అన్నాడు పరమశివుడు

సూత మహాముని శౌనకుడు మొదలగు వారితో 'మునులారా! విన్నారుగా చారుమతి ఎదుటివారి మంచి కూడా ఎలా కోరిందో ! ఎదుటి మనిషికి మంచి కలగాలని కోరుకుంటే అమ్మవారు యింకా ప్రసన్నురాలై మీరు కోరకుండానే మీకు మంచి చేస్తుంది' అన్నారు.

వరలక్ష్మీ వ్రతకల్పము సమాప్తము.

కథాక్షతలు అమ్మవారి మీదవేసి, మీమీద వేసుకొని, మిగతావారి మీద వేయండి.